

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

సోమవారం

20 అక్టోబర్ 2025 పేజీలు : 08


ఆత్మకూరు ఆసుపత్రిపై
## విష ప్రచారం నమ్మవద్దు

మంత్రి ఆనం ఆదేశాలతో ప్రత్యక్ష పరిశీలనలో అధికారులు



2 లో

భారీ వర్షాల హెచ్చరిక నేపథ్యంలో
# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



- మత్స్యకారులు ఎవ్వరూ వేటకు వెళ్ళరాదు
- సముద్రంలో ఉన్న మత్స్యకారులు తప్పనిసరిగా ఈనెల 21లోపు తీరానికి చేరుకోవాలి
- తీర ప్రాంత గ్రామాల ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**

ఆగ్నేయ బంగాళాఖాతంపై ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని, దీని ప్రభావంతో మంగళవారం నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నందున జిల్లాలోని ప్రజలు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. ఈ అల్పపీడనం 48 గంటల్లో పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ దక్షిణ మధ్య బంగాళాఖాతం, పశ్చిమ మధ్య బంగాళాఖాతం ప్రాంతాల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందన్నారు. దీని ప్రభావంతో బుధవారం నుంచి జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఈనెల 23 నుంచి 25 వరకు భారీ వర్షాల ప్రభావం అధికంగా ఉంటుందని, ఈ ప్రభావంతో పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.


**మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదు :**

ఈనెల 21వ తేదీ మధ్యాహ్నం నుండి దక్షిణ, మధ్య బంగాళాఖాతంలోకి సముద్రయాత్రలు చేయరాదని వాతావరణ శాఖ హెచ్చరిక జారీ అయినట్లు కలెక్టర్ తెలిపారు. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకూడదని, సముద్రంలో ఉన్న మత్స్యకారులు తప్పనిసరిగా అక్టోబర్ 21లోపు తీరానికి చేరుకోవాలన్నారు. వాతావరణ శాఖ సూచన మేరకు అక్టోబరు 22, 23 అక్టోబర్ తేదీల్లో సముద్రయాత్రలు చేయరాదని సూచించారు.

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి :**

ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసేప్పుడు ప్రజలు చెట్ల కింద నిలబడరాదని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తీర ప్రాంతాల్లో గాలి వేగం గంటకు 45-65 కిమీ వరకు ఉండవచ్చన్నారు. తీర ప్రాంత

- 2లో



## నిరుపేదలకు అండగా సీఎం సహాయ నిధి

02 పేజీలో









# వర్షాలు, వరదల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** వర్షాలు కురుస్తుండడంతో పాటు సోమశిల జలాశయం నుండి భారీగా నీటిని విడుదల చేయనున్నందున డివిజన్ లో అందరూ తహసిల్దార్లు అప్రమ త్తంగా ఉండాలని ఆత్మకూరు ఆర్డీవో భూమిరెడ్డి పావని ఆదేశించారు. జలాశయం నుండి 24 గంటల్లో 4 నుండి 5 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేసే అవకాశం ఉందని ప్రాజెక్ట్ డీఈ తెలిపారని, దాంతో వాగులు, వంకలు, కాలువలు పొంగి ప్రవహించే అవకాశం ఉందని, తీర ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాలు జలమయం కాగలవని ఆర్డీవో పేర్కొన్నారు. అందరూ తహసీల్దార్‌లు, వీఆర్‌వోలు, వీఆర్ఏలు అప్రమత్తంగా తమ హెడ్ క్వార్టర్‌లోనే ఉంటూ ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం లేకుండా చూడాలని పావని సూచించారు. తహసిల్దార్లు కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని, జలమయం అయ్యేందుకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆర్డీవో ఆదేశించారు. పిడుగులు పడే అవకాశం ఉన్నందున రైతులు, పశువుల కాపర్లు పొలాలకు వెళ్లకుండా అప్రమత్తం చేయాలని, ప్రజలు వాగుకు, వంకల వైపు వెళ్లకుండా చూడాలన్నారు. విద్యుత్ స్తంభాలకు పశువులను కట్టేయకుండా చూడాలని, జ్వరాలు సోకే అవకాశాలు ఉన్నందున ఏఎన్ఎంలు మందులతో సిద్ధంగా ఉండాలని ఆర్డీవో ఆదేశించారు. వర్షం కురిసే సమయాల్లో గర్భిణీలు, బాలింతలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు సురక్షిత ప్రాంతాల్లో ఉండేలా చూడాలన్నారు. వర్షాల సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాల న్నారు. చెరువులు, కుంటలు ప్రమాదస్థాయి మించి నీరు పొంగితే సంబంధిత శాఖల అధికారులతో సమన్వ యం చేసుకోవాలని, అధికారులు ఈ సందర్భంగా ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని ఆర్డీవో పావని ఆదేశించారు.

# ఆత్మకూరు ఆసుపత్రిపై విష ప్రచారం నమ్మవద్దు

## మంత్రి ఆనం ఆదేశాలతో ప్రత్యక్ష పరిశీలనలో అధికారులు




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు లోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి విద్యుత్ సరఫరా ఘటనపై మంత్రి ఆనం రామనారాయణ స్పందించారు. మంత్రి ఆదేశాలతో ఆత్మకూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆదివారం రెవెన్యూ, పోలీస్ అధికారులు, నాయకులు పరిశీలించారు. వర్షం కారణంగా కొద్దిసేపు మాత్రమే కరెంటు పోయిందని, తమకు ఎలాంటి ఇబ్బందులు లేవని అధికారులకు రోగులు తెలిపారు ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యుత్ సమస్యతో రోగులు ఇబ్బందులు పడుతున్నట్లు వస్తున్న వార్తలపై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పందించారు. ఆదివారం మంత్రి ఆదేశాలతో ఆర్డీఓ పావని, డీఎస్పీ వేణు గోపాల్, కూటమి నాయకులు ఆసుపత్రిని పరిశీలించారు. శనివారం రాత్రి విద్యుత్ సమస్య తలెత్తిందంటూ రోగులు చంటి బిడ్డలు చాలా ఇబ్బందులు పడ్డారనే వార్త మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దృష్టికి వెళ్ళింది. దీనిపై స్పందించిన మంత్రి ఇటు అధికార యంత్రాంగాన్ని, అటు కూటమి నాయకులను పరుగులు పెట్టించారు. ఆదివారం ఇటు అధికారులు, అటు ప్రజా ప్రతినిధులు, నాయకులు జిల్లా ప్రభుత్వాసుపత్రిని పరిశీలించారు. జనరేటర్ పనితీరును స్వయంగా సిబ్బందిచే ఆన్ చేసి పరిశీలించారు. అనంతరం హాస్పిటల్‌లోని వార్డులను పరిశీలించి రోగులతో మాట్లాడారు. కేవలం 10 నుంచి 15 నిమిషాలు మాత్రమే విద్యుత్ ఆగిందని, తమకే సమస్య తలెత్తలేదని రోగులు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్చార్జి సూపరింటెండెంట్ మునికృష్ణ మాట్లాడుతూ.. విద్యుత్ లో వోల్టేజ్ వల్ల సమస్య తలెత్తిందని, పది నిమిషాల్లోనే జనరేటర్ స్టార్ట్ చేశారని, ఎలాంటి సమస్య లేదని తెలిపారు. టిడిపి పట్టణ అధ్యక్షులు చంద్రారెడ్డి మాట్లాడుతూ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచన మేరకు ఆసుపత్రిని పరిశీలించామన్నారు. ఎలాంటి సమస్య లేదని ఆయన తెలిపారు. వర్షం కారణంగా జనరేటర్ వేయడం ఆలస్యమైందని పేర్కొన్నారు. బిజెపి జిల్లా నాయకులు కుడుముల సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు ఆనం రామనారాయణ రెడ్డి ఆసుపత్రిని ఏర్పాటు చేశారని, ప్రస్తుతం దీనిని 150 పడకలకు విస్తరించేందుకు ఆయన ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఆసుపత్రిపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ ఎప్పటికప్పుడు ఇక్కడ జరుగుతున్న విషయాలను తెలుసుకుంటున్నారని ఆయన వివరించారు. రోగులకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఎప్పటికప్పుడు ఆసుపత్రి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడుతున్నట్లు వారు చెప్పారు. కార్యక్రమంలో సిఐ గంగాధర్, అధికారులు, టిడిపి నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, బిజెపి అధ్యక్షులు నున్న సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్‌ను ఎవరైనా అభినందించాల్సిందే

## డీఎస్సీకి నెల్లూరు రూరల్ నుంచి ఎంపికైన 75 మందిని సన్మానించిన ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలో మెగా డీఎస్సీకి ఎంపికైన 75 మందిని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిలు ప్రత్యేకంగా ఆహ్వానించి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చెప్పిన మాట ప్రకారం మెగా డీఎస్సీని నిర్వహించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారీ పరిశ్రమలు యువతకు ఉద్యోగాలే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మెగా డీఎస్సీ నిర్వహణలో కీలకపాత్ర పోషించిన నారా లోకేష్‌కు నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పాలనా వికేంద్రీకరణతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరింతగా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రపంచమంతటా కూడా విశాఖపట్నం ఎక్కడ అని చూసే విధంగా చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, యువనేత నారా లోకేష్‌దేనన్నారు. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరిన్ని భారీ పరిశ్రమలు రాబోతున్నాయని పేర్కొన్నారు.

# భారీ వర్షాల హెచ్చరిక నేపథ్యంలో

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

గ్రామాల ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉందని ఈ సందర్భంగా కలెక్టర్ చెప్పారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, జిల్లా అధికారుల సూచనలను పాటించాలని కలెక్టర్ సూచించారు.

# నిరుపేదలకు అండగా సీఎం సహాయనిధి

## టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 28 మంది పేదలకు 24 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పంపిణీ చేశారు. ప్రభుత్వం ద్వారా సహాయం అందుకున్న లబ్ధిదారులు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్థిక స్తోమత లేనివారికి ముఖ్యమంత్రి సహాయనిధి సంజీవినిలా నిలుస్తోందన్నారు. ఆర్థిక పరిస్థితి బాగోలేక ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం ఎవరు దరఖాస్తు చేసుకున్నా, వారికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలియజేశారు.

# అవుట్‌సోర్సింగ్ కార్మికుల సంక్షేమం పట్ల ఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి చిత్తశుద్ధి




**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు ఆర్టీసీ బస్ స్టేషన్ ఆవరణలో పని చేసే అవుట్‌సోర్సింగ్ కార్మికులకు ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి రెయిన్ కోట్స్, యూనిఫార్మ్, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు. సురేష్ రెడ్డి మాట్లాడుతూ.. కష్టకాలంలో కూడా ఆర్టీసీకి తమ సేవలు అందిస్తున్న అవుట్‌సోర్సింగ్ కార్మికులు సంస్థకు బలమన్నారు. వారి సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామని తెలిపారు.

# ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక రద్దు



**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :** జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం 20వ తేదీ దీపావళి పండుగ సందర్భంగా నిర్వహించడం లేదని జిల్లా పోలీస్ కార్యాలయం తెలియజేసింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చు ఫిర్యాదుదారులు గమనించాలని ప్రకటనలో తెలిపారు.

# ప్రజలందరూ సురక్షితంగా దీపావళి వేడుకలు జరుపుకోవాలి





**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** దీపావళి పండుగ సందర్భంగా ప్రజలందరూ సురక్షితంగా దీపావళి వేడుకలు జరుపుకోవాలని జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల ఆదివారం తెలియజేశారు. జిల్లా పరిధిలోని కందుకూరు టౌన్ లోని బాయ్స్ హై స్కూల్ నందు ఏర్పాటుచేసిన బాణసంచా విక్రయ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. ముందుగా ఎస్పీ జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు, మీడియా మిత్రులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆమె సురక్షితంగా దీపావళి నిర్వహించుకునేందుకు ప్రజలకు పలు సూచనలు తెలియజేశారు. పిల్లలు, పెద్దలతో మతాబులు కాల్చే సమయంలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని, ఆనందంగా గడిపే సమయాన్ని విషాదంగా మార్చవద్దని ప్రజలకు పిలుపునిచ్చారు. అంతేకాకుండా పెద్దల పర్యవేక్షణలోనే పిల్లలు మతాబులు కాల్చాలని, ప్రమాదాలకు కారణమయ్యే పాత, తడిసిన లేదా లోపాభూయిష్టమైన మతాబులను వినియోగించొద్దని, మతాబులను కాల్చి సమయంలో సురక్షితమైన కాటన్ దుస్తులను ధరించాలని ఎస్పి తెలియజేశారు. అదేవిధంగా పెట్రోల్ బంకులు, గ్యాస్ గోడౌన్లు, ఆస్పత్రులు, విద్యుత్ లైన్లు లేదా వాహనాల సమీపంలో మతాబులు కాల్చరాదని, మతాబుల్ కాల్చిన తర్వాత వ్యర్థాలను సురక్షితంగా తొలగించాలని, సరదాలు పోటీల పేరుతో యువత గుంపులుగా ఏర్పడి మతాబులను కాల్చి ప్రమాదాలకు కారణం కావద్దని, దీపావళి పండుగను సంతోషంగా సురక్షితంగా జరుపుకోవాలని ప్రజలు భద్రత కోసం పోలీసు వారి సూచనలను పాటించాలని ప్రజలకు ఆమె విజ్ఞప్తి చేశారు. ఏదైనా ప్రమాదం జరిగినట్లయితే తక్షణమే సమీప పై సర్వీస్ నెంబర్ 101 లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ 112/100కు తక్షణమే సమాచారం అందించాలని ఈ సందర్భంగా ఎస్పీ వివరించారు.

# టీడీపీ యువనేత మాలేపాటి భానుచందర్‌కి పలువురు నివాళి

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గం దగదర్తి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు మల్లీ పార్టీ సుబ్బనాయుడు శస్త్ర చికిత్స మణిపాల్ వైద్యశాలలో జరిగినది. ఇంకా వెంటిలేటర్స్ మీదనే మాలేపాటి సుబ్బానాయుడు ఉండడం ఈ సమయంలోనే మాలేపాటి సోదరులు మాలేపాటి రవీంద్రనాయుడు కుమారుడు భానుచందర్ నాయుడు హఠాన్మరణం కావలి నియోజకవర్గమే కాక రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో తన అభిమానులు ఉన్నచోట శోకసముద్రంలోకి మునిగిపోయారు. తను హఠాన్మరణం వారిని దిగ్భ్రాంతికి గురి చేసినట్లు తెలిపారు. వారి కుటుంబానికి జాతీయ తెలుగుదేశం పార్టీ నాయకులు ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మరియు రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు మాట్లాడుతూ.. వారికి కుటుంబానికి ఇలా జరగడం నన్ను ఎంతో కలచి వేసిందని తెలిపారు. సుబ్బనాయుడు అనారోగ్య పరిస్థితి, ఎంతో భవిష్యత్తుతో ఉన్న భానుచందర్ హఠాన్మరణం పార్టీకి తీరని లోటని వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే వైసిపి నాయకులు కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు. అలాగే కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి చనిపోయిన మలేపాటి భానుచందర్ నాయుడుకు నివాళు లర్పించారు. వాలి పార్టీ కుటుంబ సభ్యులు దగదర్తి మండలంలో ప్రతి కార్యకర్తకి తెలుగుదేశం పార్టీ నాయకులకు అండగా ఉంటూ ఆప్యాయంగా పలకరిస్తూ.. ఆ మండలంలో ఎవరికి ఏది జరిగినప్పటికీ కూడా నేనున్నాను అను భరోసా కల్పిస్తూ.. నిరంతరము వారి సేవలో ఉంటున్న మాలేపాటికి ఇలాంటి అన్యాయం జరగడం బాగులేదని దీనంతటికీ కారణం ఏమిటి.. ఎవరో.. అని ప్రతికూడలిలో ఒకటే చర్చ సాగుతుంది. కావలి నియోజకవర్గ ప్రజలు కూడా తమ మనో వేదనను వ్యక్తపరిచారు. గత వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మాలేపాటి సుబ్బానాయుడు కావలి పట్టణానికి ఇన్చార్జిగా నియమించడం జరిగింది. పార్టీని ఎక్కడినుండి ఎక్కడికి బలోపితం చేశారని కూడా కావలి పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు ఇలాంటి కుటుంబానికి దేవుడు ఇలా చేయడం అన్యాయమని ఒకటే చర్చ సాగుతుంది.



# ఉద్యోగుల డిమాండ్లపై సీఎం స్పందన హర్షణీయం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** దీపావళి కానుకగా నవంబర్ నెల నుంచి ఒక డిఏను విడుదల చేయడం, 60 రోజుల్లో హెల్త్ కార్డుల వ్యవస్థను సక్రమంగా నడిపించేందుకు కమిటీని ఏర్పాటు చేసి ఇన్సూరెన్స్ విధానాన్ని పరిశీలించాలని ఆదేశించడం, ఆర్టీసీ ఉద్యోగుల ప్రమోషన్‌లపై వారం రోజుల్లో ఉత్తర్వులు జారీ చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం పట్ల ఏపీ ఎన్జీవోస్ వింజమూరు తాలూకా (కలిగిరి, కొండాపురం, వింజమూరు మండలాలు) అధ్యక్షులు వెలుగోటి మధు హర్షం వ్యక్తం చేశారు. దీపావళి పండుగకు ముందే ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించడం, ముఖ్యమంత్రితో, గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్‌తో జరిగిన స్నేహపూర్వకమైన, గౌరవప్రదమైన, హుందాతన చర్చలు.. దాదాపు ఐదు సంవత్సరాల తర్వాత ఈ స్థాయిలో జరగడం.. సంతోషదాయకమని వారు పేర్కొన్నారు. చైల్డ్ కేర్ లీవ్‌పై ముఖ్యమంత్రి చేసిన ప్రకటన మహిళా ఉద్యోగుల్లో ఆనందాన్ని నింపిందని తెలిపారు. హెల్త్ కార్డుల విషయంలో ప్యాకేజీ రేట్లు పెంచడం, జిల్లా ఆస్పత్రుల్లో చికిత్స పరిమితిని రూ. 50వేల నుండి రూ. లక్షకు పెంచడం, ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ నేరుగా ట్రస్ట్ ఖాతాలో జమయ్యేలా చూడటం, వైద్య సేవల సీలింగ్‌ను రూ. 2లక్షల నుండి రూ. 5లక్షల పైబడేలా పెంచడం, అలాగే ఆరోగ్యశ్రీ (ఈహెచ్‌ఎస్) విధానాన్ని ఇన్సూరెన్స్ మోడల్‌గా మార్చే అవకాశాలను పరిశీలించాలని కమిటీకి ఆదేశించడం.. ఇవన్నీ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ముఖ్యంగా పెన్షనర్లలో ఆనందాన్ని కలిగించే నిర్ణయాలుగా పేర్కొన్నారు ఉద్యోగ సంఘాలు, ఎన్‌జీవో హోమ్‌లను గతంలో మాదిరిగానే ప్రాపర్టీ టాక్స్ నుంచి మినహాయించడం, అలాగే చెల్లించవలసిన బకాయిలను రద్దు చేయడం కూడా హర్షణీయమని తెలిపారు. దీపావళికి ముందే ఉద్యోగ సంఘాల డిమాండ్లపై ప్రభుత్వం సమావేశం ఏర్పాటు చేయాలని పట్టుబట్టి, ఆ సమావేశాన్ని సాధించగలిగిన ఏపీ జేఏసీ స్టేట్ అధ్యక్షులు విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి డివి రమణకి ఉద్యోగ సంఘాల తరఫున అభినందనలు గవర్నమెంట్ ఉద్యోగుల తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. పిఆర్సి కమిటీ ఏర్పాటు విషయంలోనూ, 57వ మెమో ప్రకారం సుమారు 11,000 మంది ఉద్యోగులను ఓపిఎస్ పద్ధతిలోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి గారు స్వయంగా ప్రకటించడాన్ని కూడా జేఏసీ హర్షించింది. మిగిలిన సమస్యలన్నింటినీ దశలవారీగా పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్యల సాధనలో ఇది మొదటి అడుగు మాత్రమేనని, కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్, గ్రామ వార్డు సచివాలయాల నోషనల్ ఇంక్రిమెంట్లు ప్రమోషన్స్, గురుకుల పాఠశాలలో ప్రభుత్వ రంగ సంస్థల వయోపరిమితి 60 నుంచి 62 పెంచడం, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత మరియు ప్రభుత్వ పథకాలలో భాగస్వామ్యం చేయడం, మిగతా అన్ని అంశాల పరిష్కారం కోసం ఏపీ ఎన్‌జీఓ స్టేట్ అధ్యక్షులు విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి రమణల నాయకత్వంలో ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్, ఏపీ జేఏసీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కి, వైజాగ్ శాఖ మంత్రి సత్యకుమార్‌కి, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కి, చీఫ్ సెక్రటరీ కే. విజయానంద్‌కి, ఆర్థిక శాఖ ఉన్నతాధికారులకు ఏపీ ఎన్జీవోస్, ఏపీ జేఏసీ పక్షాన ధన్యవాదాలు తెలుపుకొంటున్నామని వింజమూరు తాలూకా ఏపీ ఎన్జీవో అధ్యక్షులు వెలుగోటి మధు తెలిపారు.

## దీపావళి శుభాకాంక్షలు : మంత్రి నారాయణ



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లా, రాష్ట్ర ప్రజలందరికీ రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఈ దీపావళి విజయానికి ప్రతీక అని మంత్రి నారాయణ పేర్కొన్నారు. ప్రజలందరి జీవితాల్లో కష్టాల చీకట్లు తొలగిపోయి సంతోషాల వెలుగులు ప్రసరించాలని ఆ దేవున్ని ప్రార్థిస్తున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు.టపాసుల వెలుగులతో, దీప కాంతుల జ్యోతులతో, సిరసంపద రాసులతో ఈ దీపావళి ప్రతి ఇంట సిరుల పంట కురిపించాలని కోరుకుంటున్నానన్నారు. కారు చీకట్లను దీపాల కాంతులు తరిమేసినట్లుగా ప్రజల కష్టాలను తరిమేయాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. ప్రజల చీకట్లను చెరిపేసే దీపావళి పండుగ ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు తేవాలని, ఒక్కొక్క దీపం వెలిగిస్తూ చీకట్లని పారద్రోలినట్లుగా.. ఒక్కొక్క మార్పు సాధించుకుంటూ బంగారు భవిష్యత్‌ను నిర్మించుకుందామని సూచించారు. అష్టలక్ష్ములు ప్రతి ఇంట్లో నెలవై సకల శుభాలను, ధైర్యాన్ని, స్థైర్యాన్ని, విజయాలను, సిరి సంపదలను, సుఖ సంతోషాలను ప్రసాదించాలని, తెలుగింటి లోగిళ్లన్నీ దీప కాంతులతో వెలుగులీనాలని, ఈ దీపావళి మీ జీవితంలో వెలుగులు నింపాలని, సరికొత్త వెలుగులతో ప్రజల జీవితాలు మరింత ప్రకాశించాలని ఆకాంక్షిస్తున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు.

## దీపావళి శుభాకాంక్షలు : ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** నియోజకవర్గ ప్రజలందరికీ ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఈ దీపావళి విజయానికి ప్రతీక అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలందరి జీవితాల్లో కష్టాల చీకట్లు తొలగిపోయి సంతోషాల వెలుగులు ప్రసరించాలని ఆ దేవున్ని ప్రార్థిస్తున్నట్లు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలిపారు. టపాసుల వెలుగులతో, దీప కాంతుల జ్యోతులతో, సిరీసంపద రాసులతో ఈ దీపావళి ప్రతి ఇంట సిరుల పంట కురిపించాలని కోరుకుంటున్నానన్నారు. అష్టలక్ష్ములు ప్రతి ఇంట్లో నెలవై సకల శుభాలను, ధైర్యాన్ని, స్థైర్యాన్ని, విజయాలను, సిరి సంపదలను, సుఖ సంతోషాలను ప్రసాదించాలని, తెలుగింటి లోగిళ్లన్నీ దీప కాంతులతో వెలుగులీనాలని, ఈ దీపావళి మీ జీవితంలో వెలుగులు నింపాలని, సరికొత్త వెలుగులతో ప్రజల జీవితాలు మరింత ప్రకాశించాలని ఆకాంక్షించారు.

## కార్తీక మాస ఉత్సవాలకు ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు దర్గామిట్టలో వేంచేసియున్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు అక్టోబరు 21వ తేదీ నుంచి నవంబర్ 18వ తేదీ వరకు జరుగు శ్రీ మీనాక్షి సమేత శ్రీ సుందరేశ్వర స్వామి వారి కార్తీక మాస ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను అక్టోబరు 19వ తేదీ ఆదివారం నెల్లూరు రూరల్ శాసన సభ్యుల కార్యాలయంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం కోటంరెడ్డి గిరిధర్ రెడ్డికి ఇతర కార్యకర్తలకు ఆహ్వాన పత్రికలను ఇవ్వటం జరిగింది. పై కార్యక్రమాలలో ఆలయ సహాయ కమీషనరు, కార్యనిర్వహణాధికారి కోవూరు జనార్ధన్ రెడ్డి, చెక్కా సాయి సునీల్, గూడంశెట్టి దొరబాబు, ఆలయ ప్రధాన అర్చకులు రఘు రామమూర్తి, వేదపండితులు దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణహిత దీపావళిని జరుపుకోండి

▶ **మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి**



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఆనందం గా జరుపుకునే దీపావళి పండుగను ఆత్మకూరు నియోజకవర్గ ప్రజలు పూర్తిగా ఆస్వాదించేందుకు పర్యావరణ హితంగా జరుపుకోవాలని ఆత్మకూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆకాంక్షించారు. నరకాసురని పీడను శక్తి స్వరూపిణి అయిన సత్యభామ వధించి లోకానికి ఆనందంగా కలిగించేసిన సందర్భంగా, నరకాసురుని పీడ వదలడంతో పాటు స్త్రీ శక్తికి ప్రతీకగా పండుగ జరుపుకోవడం ఆనవాయితీ అని అన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దీపాలు వెలిగించి దీపకాంతులు వెదజల్లుతూ దీపావళి పండుగ జరుపుకోవాలని, పర్యావరణ సహితాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ సంతోషకరమైన, ప్రమాదరహిత, ఆరోగ్యవంతమైన దీపావళిని జరుపుకోవాలని విక్రమ్ రెడ్డి కోరారు.

## మండల ప్రజానీకానికి దీపావళి శుభాకాంక్షలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** దీపావళి పండుగ పర్వతనాన్ని పురస్కరించు కొని వింజమూరు తెలుగుదేశం మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో చీకటి కష్టాలను తొలగిస్తూ ఆనందమయ జీవితాల లో వెలిగే విధంగా వెలుగులు ప్రసరించే విధంగా ఈ దీపావళి ఆనందాన్ని కలుగజేయాలని కోరుకున్నారు. ప్రజలందరూ అష్టైశ్వర్యాలతో సుఖశాంతులతో ప్రశాంత జీవన విధానంతో మెలగాలని ఆ లక్ష్మీదేవి కరుణ కటాక్షాలు అందరికీ కలగాలని ఆకాంక్షించారు. ఈ దీపావళి పండుగ ప్రజలందరి జీవితాలలో దీపాల వెలుగులు నింపాలని కోరుకున్నారు.

## ప్రతి ఇంటా ఆనందాల కాంతులు వెలగాలి

### ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు : మాజీ మంత్రి కాకాణి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** దీపావళి పండుగతో ప్రతి ఇంటా ఆనందాల కాంతులు వెలగాలని వైఎస్ఆర్‌సీపీ మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆకాంక్షించారు. 'సర్వేజన సుఖినో భవంతు' అంటూ జిల్లా ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. చీకటిని వెలుగు తరిమి కొట్టడాన్ని.. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా మనమంతా దీపావళి పండుగు జరుపుకుంటామని పేర్కొన్నారు. ప్రజలు గ్రీన్ టపాసులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఆరోగ్య రీత్యా అందరూ జాగ్రత్తలు పాటించాలని.. శ్వాస సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారు బాణాసంచకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు. పిల్లలు టపాసులు కాల్చే సమయంలో పెద్దలు దగ్గరే ఉంటూ జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ దీపావళి పండుగకు ప్రజలందరి ఇళ్లలో అష్టలక్ష్ములు కొలువై సకల శుభాలు కలగాలని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు.

## ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు : ఆనం దంపతులు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్‌రెడ్డి నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజానీకానికి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా, చీకటిని పారదోలే వెలుగుల పండుగగా దీపావళిని అభివర్ణించారు. దీపావళికి హిందూ సంస్కృతిలో విశేషమైన ప్రాశస్త్యం ఉందని పేర్కొన్నారు. దీపావళి పండుగ నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజల జీవితాల్లో కోటి కాంతులు నింపాలని ఆనం దంపతులు ఆకాంక్షించారు. దుష్ట శక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి ప్రతి ఇంటా సంతోషాన్ని నింపాలని కోరారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని బాణా సంచా కాల్చే సందర్భంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు.

## దీపావళి శుభాకాంక్షలు : బీజేపీ మాల్యాద్రి నాయుడు



**దుత్తలూరు/వింజమూరు, మేజర్‌న్యూస్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం లో ఈ దీపావళి విజయానికి ప్రతీక కారు చీకట్లను దీపాల కాంతులు తరిమేసినట్లుగా ప్రజల కష్టాలను తరిమేయాలని మన స్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు బిజెపి కిసాన్ మోర్చా జిల్లా మాజీ ఉపాధ్యక్షులు మేకపాటి మల్లిద్దరు నాయుడు తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ, భారతీయ జనతా పార్టీ నాయకులకు కార్యకర్తలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఈ దీపావళి విజయానికి ప్రతీక అనీ ప్రజలందరి జీవితాల్లో కష్టాల చీకట్లు తొలగిపోయి సంతోషాల వెలుగులు ప్రసరించాలని ఆ దేవున్ని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు. టపాసుల వెలుగులతో, దీప కాంతుల జ్యోతులతో, సిరసంపద రాసులతో ఈ దీపావళి ప్రతి ఇంట సిరుల పంట కురిపించాలని కోరుకుంటున్నానన్నారు. అష్టలక్ష్ములు ప్రతి ఇంట్లో నెలవై సకల శుభాలను, ధైర్యాన్ని, స్థైర్యాన్ని, విజయాలను, సిరి సంపదలను, సుఖ సంతోషాలను ప్రసాదించాలని, తెలుగింటి లోగిళ్లన్నీ దీప కాంతులతో వెలుగులీనాలని, ఈ దీపావళి మీ జీవితంలో వెలుగులు నింపాలని, సరికొత్త వెలుగులతో ప్రజల జీవితాలు మరింత ప్రకాశించాలని ఆకాంక్షించారు.

## ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు

● **వైసీపీ కన్వీనర్ కొండా రాజ గోపాల్ రెడ్డి**



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** నియోజకవర్గ ప్రజలందరికీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ కొండా రాజగోపాల్ రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి అంటే వెలుగుల పండుగ అని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ బాణాసంచాను కాల్చుకోవాలని సూచించారు. పర్యావరణహితం కోసం పెద్దపెద్ద శబ్దాలు, కాలుష్యం వెదజల్లే టపాసులు కాకుండా వెలుగుదివ్వెలు విరజిమ్మే టపాసులు కాల్చాలన్నారు. తల్లిదండ్రులు, పెద్దల సమక్షంలోనే పిల్లలు టపాసులు కాల్చేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అంధకారంపై వెలుగు సాధించిన పండుగ దీపావళి స్ఫూర్తితో మండల అభివృద్ధికి కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఆనందంగా ఈ దీపావళి పర్వదినాన్ని జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణం 40వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకుడు అన్సర్ మనవడి అకికా కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. అలాగే పెట్లూరి గోపాల కిష్టయ్య వీధి బడిలో 70 సంవత్సరాల క్రితం ఒకటవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక కార్యక్రమం కావలి పట్టణంలోని సాయి బాబా గుడి ఆవరణలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 70 సంవత్సరాల క్రితం చదువుకొని, ఇప్పటికీ సన్నిహితంగా ఉండటం గర్వకారణం అన్నారు. నేటి యువతకు స్ఫూర్తి అని వారిని కొనియాడారు. ముందుగా సాయిబాబా ను దర్శించుకొని, బాబా ఆశీస్సులు ఎమ్మెల్యే అందుకున్నారు.

# ఉద్యోగుల డిమాండ్లపై సీఎం స్పందన హర్షణీయం : ఏపీ ఎన్జీఓ





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** దీపావళి కానుకగా నవంబర్ నెల నుంచి ఒక డిఏను విడుదల చేయడం, 60 రోజుల్లో హెల్త్ కార్డుల వ్యవస్థను సక్రమంగా నడిపించేందుకు కమిటీని ఏర్పాటు చేసి ఇన్సూరెన్స్ విధానాన్ని పరిశీలించాలని ఆదేశించడం, ఆర్‌టీసీ ఉద్యోగుల ప్రమోషన్‌లపై వారం రోజుల్లో ఉత్తర్వులు జారీ చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం పట్ల ఏపీ ఎన్జీవోస్, ఏపీ జేఏసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఏపీఎన్ జీవో ఆత్మకూరు యూనిట్ అధ్యక్షురాలు బి.శైలజ, ప్రధాన కార్యదర్శి బి.చంద్రశేఖర్‌లు మాట్లాడుతూ.. దీపావళి పండుగకు ముందే ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించడం, ముఖ్యమంత్రితో, గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్‌తో జరిగిన స్నేహపూర్వకమైన, గౌరవప్రదమైన, హుందాతన చర్చలు దాదాపు ఐదు సంవత్సరాల తర్వాత ఈ స్థాయిలో జరగడం సంతోషదాయకమని వారు పేర్కొన్నారు. చైల్డ్ కేర్ లీవ్‌పై ముఖ్యమంత్రి చేసిన ప్రకటన మహిళా ఉద్యోగుల్లో ఆనందాన్ని నింపిందని తెలిపారు. హెల్త్ కార్డుల విషయంలో ప్యాకేజీ రేట్లు పెంచడం, జిల్లా ఆస్పత్రుల్లో చికిత్స పరిమితిని 50,000 నుండి 1,00,000కి పెంచడం, ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ నేరుగా ట్రస్ట్ ఖాతాలో జమయ్యేలా చూడటం, వైద్య సేవల సీలింగ్‌ను 2లక్షల నుండి 5లక్షల పైబడేలా పెంచడం, అలాగే ఆరోగ్యశ్రీ (ఈ హెచ్ ఎస్) విధానాన్ని ఇన్సూరెన్స్ మోడల్‌గా మార్చే అవకాశాలను పరిశీలించాలని కమిటీకి ఆదేశించడం ఇవన్నీ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ముఖ్యంగా పెన్షనర్లలో ఆనందాన్ని కలిగించే నిర్ణయాలుగా వారు పేర్కొన్నారు. ఉద్యోగ సంఘాలు, ఎన్‌జీవో హోమ్‌లను గతంలో మాదిరిగానే ప్రాపర్టీ టాక్స్ నుంచి మినహాయించడం, అలాగే చెల్లించవలసిన బకాయిలను రద్దు చేయడం కూడా హర్షణీయమని శైలజ, చంద్రశేఖర్‌లు తెలిపారు. దీపావళికి ముందే ఉద్యోగ సంఘాల డిమాండ్లపై ప్రభుత్వం సమావేశం ఏర్పాటు చేయాలని పట్టుబట్టి, ఆ సమావేశాన్ని సాధించగలిగిన ఏపీ జేఏసీ అధ్యక్షులు విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి డివి రమణకి ఉద్యోగ సంఘాల తరఫున అభినందనలు తెలిపారు. పిఆర్సి కమిటీ ఏర్పాటు విషయంలోనూ, 57వ మెమో ప్రకారం సుమారు 11,000 మంది ఉద్యోగులను ఓపిఎస్ పద్ధతిలోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించడాన్ని కూడా వారు హర్షించారు. మిగిలిన సమస్యలన్నింటినీ దశలవారీగా పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇవ్వడం సంతోషదాయకమని వారు పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్యల సాధనలో ఇది మొదటి అడుగు మాత్రమేనని, కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్, గ్రామ వార్డు సచివాలయాల నోషనల్ ఇంక్రిమెంట్లు ప్రమోషన్స్, గురుకుల పాఠశాలలో ప్రభుత్వ రంగ సంస్థల వయోపరిమితి 60 నుంచి 62 పెంచడం, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత, ప్రభుత్వ పథకాలలో భాగస్వామ్యం చేయడం, మిగతా అన్ని అంశాల పరిష్కారం కోసం విద్యాసాగర్, రమణల నాయకత్వంలో ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్, ఏపీ జేఏసీ నిరంతరం కృషి చేస్తుందనడం హర్షదాయకమన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, వైద్య శాఖ మంత్రి సత్య కుమార్, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, చీఫ్ సెక్రటరీ కే.విజయానంద్, ఆర్థిక శాఖ ఉన్నతాధికారులకు ఆత్మకూరు తాలూకా ఏపీ ఎన్జీజీవోస్, ఏపీ జేఏసి పక్షాన శైలజ, చంద్రశేఖర్ లు అభినందనలు తెలియజేశారు.

# టెంకాయలు, లడ్డు వేలం పాట నిర్వహణ



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండల కేంద్రంలో శ్రీసిద్దేశ్వరస్వామి కొండలో కార్తీక మాసంలో జరగబోయే సిద్దేశ్వర స్వామి తిరుణాలు ఐదు సోమవారాలు ఎంతో వైభవంగా ఆహ్లాదకారంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సిద్దేశ్వర స్వామి కమిటీ సభ్యులు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు దేవస్థానం చైర్మన్ దేగ రమణయ్య తెలిపారు. అనంతరం దేవస్థానం తరపున టెంకాయలు పాట నిర్వహించి దేవుడు పాట 60వేల రూపాయలు పెట్టగా పాట పాడడానికి వచ్చిన గొలగమూడి గ్రామానికి చెందిన ఆదిలక్ష్మి అనే మహిళ 90వేల రూపాయలకు పాట పాడి దక్కించుకుంది. అంతేకాకుండా శ్రీ సిద్దేశ్వర స్వామి లడ్డు పాట పాల వారి లోకనాథం అనే వ్యక్తి 5116/- రూపాయలకు పాట పాడి శ్రీ సిద్దేశ్వర స్వామి లడ్డును దక్కించుకున్నారు. అనంతరం దేవస్థానం చైర్మన్ దేగ రమణయ్య మాట్లాడుతూ.. సిద్దేశ్వర స్వామి కోణంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని కూడా సకాలంలో సమకూర్చే విధంగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా వచ్చేటువంటి భక్తులకు కార్తీక మాసంలో మూడవ సోమవారం అన్నదాన కార్యక్రమాలు నీటి వసతి కార్యక్రమాలను చేపట్టి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని దేవస్థానం కమిటీ చైర్మన్ దేగ రమణయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సైదాపురం మండలం కేంద్రం లోని శ్రీ సిద్దేశ్వర స్వామి కమిటీ చైర్మన్ దేగ రమణయ్య, ప్రధాన కార్యదర్శి అబ్బూరివేణుగోపాలరావు, దేవస్థానం కమిటీ సభ్యులు, సర్పంచ్ వెందోటి శారద, ఉప సర్పంచి బొల్లిగర్ల శివకుమార్ యాదవ్ దేవస్థానం కమిటీ సభ్యులు ఇతరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగుల డిమాండ్లపై సీఎం స్పందన హర్షణీయం



**కావలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల డిమాండ్లపై సీఎం స్పందించి ఉద్యోగులకు దీపావళి కానుక నవంబర్ నెల నుండి ఒక డిఏను విడుదల చేయడం 60 రోజుల్లో హెల్త్ కార్డుల వ్యవస్థను సక్రమంగా నడిపించేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేసి ఇన్సూరెన్స్ విధానాన్ని పరిశీలించాలని కమిటీని ఆదేశించడం, అలాగే ఆర్టీసీ ఉద్యోగుల ప్రమోషన్‌పై వారం రోజుల్లో ఉత్తర్వులు జారీ చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించడం పట్ల ఏపీ ఎన్జీవోస్, ఏపీ జేఏసీ నాయకులు ఎస్.శివకుమార్ హర్షం వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ.. దీపావళి పండుగ ముందే ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సాధించడం, ముఖ్యమంత్రితో గ్రూప్ ఆఫ్ మంత్రులతో జరిగిన స్నేహపూర్వకమైన గౌరవమైన హుందాతనానికి చర్చలు ఐదు సంవత్సరాలు తర్వాత ఈ స్థాయిలో జరగడం సంతోషమని తెలిపారు. అలాగే చైల్డ్ కేర్ లీవ్ పై ముఖ్యమంత్రి చేసిన ప్రకటన మహిళా ఉద్యోగుల్లో ఆనందాన్ని నింపుతుందని తెలిపారు. హెల్త్ కార్డు విషయంలో ప్యాకేజీ రేట్లు పెంచడం, జిల్లా ఆస్పత్రిలో చికిత్స పరిమితిని 50వేల నుండి లక్ష రూపాయలకు పెంచడం ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ నేరుగా ట్రస్ట్ ఖాతాలో జమ అయ్యేలా ఆదేశాలు చేయడం, వైద్య సేవలు సీలింగును 2 లక్షల నుండి 5లక్షలకు పైపడేలా పెంచడం, అలాగే ఆరోగ్యశ్రీ (ఈహెచ్‌ఎస్) విధానాన్ని ఇన్సూరెన్స్ మోడల్‌గా మార్చే అవకాశాలను పరిశీలించాలని కమిటీకి ఆదేశించడం, ఇవన్నీ కూడా ఉద్యోగుల, ఉపాధ్యాయుల ముఖ్యంగా పెన్షనల్లో ఆనందాన్ని వాళ్ళ కళ్ళల్లో ఆనందాన్ని కలిగించే నిర్ణయాలుగా తెలిపారు.

## ముందర పొట్టెమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి రూరల్ మండలం అన్నగారి పాలెంలో ఈనెల 17 నుండి 19 వరకు మూడు రోజులపాటు జరిగే శ్రీ శ్రీ శ్రీ ముందర పొట్టమ్మ తల్లి దేవత సహిత శ్రీ శ్రీ శ్రీ గంగమ్మ తల్లి తిరణాల మహోత్సవ కార్యక్రమంలో చివరి రోజైన ఆదివారం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు ఎమ్మెల్యే కావ్యకి ఘన స్వాగతం పలికారు. అనంతరం ముందర పొట్టెమ్మ గంగమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. కావలి నియోజకవర్గం ఉండాలని స్వామివారిని వేడుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కావ్యాన్ని ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో అన్న క్యాంటీన్ ద్వారా సాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు మాధవి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల గౌరవాధ్యక్షులు షేక్ బాషా, అధ్యక్షులు సి.శారద మాట్లాడుతూ.. స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం పేదలకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. నిరుపేదలకు ఉదయం, మధ్యాహ్నం రాత్రి అన్న కాంటీన్ ద్వారా టిఫిన్, భోజనం సరఫరా చేయడం చాలా సంతోషకరమని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అందించిన శ్రీనివాస్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. సాయి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు మాధవి నిరుపేద మహిళలకు జీవనోపాధి కల్పిస్తూ, అలాగే ఉచితంగా శిక్షణ ఇచ్చి పేదవారికి జీవనం గడిపేందుకు మహిళలకు కుట్టు మిషన్లు కూడా బహుకరించడం ఉచితంగా అభినందనీయమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట్రావు, పద్మావతి, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## ట్రంప్‌ను నరకాసురుణ్ణి చేసిన మహిళలు




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను దీపావళి పండుగ సందర్భంగా నరకాసు రుడ్ని చేసి నరకాసునివధ కార్యక్రమంను ఆత్మకూరు మహిళలు ఆదివారం నిర్వహించారు. ఆత్మకూరు పట్టణంలోని ఏకలవ్య నగర ప్రాంతానికి చెందిన మహిళలు నరకాసురుని వద సందర్భంగా వినూత్న తరహాలో ఆలోచన చేశారు. దేశంపై అధిక సుంకాలు విధిస్తూ ఇండియాను ఇబ్బంది పెట్టే తరహాలో వ్యవహరించిన ట్రంప్ ను నరకాసురు డిగా భావిస్తూ నరకాసుర వధ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించగా పార్టీకి చెందినరమణయ్య, శేషయ్య, పోలయ్య, కృష్ణ ప్రసాద్, మహేంద్ర, వినుకొండ పద్మమ్మ, శేషమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు టపాసులు పంపిణీ

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం పట్టణంలోని బీసీఎన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కుప్పం మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులకు సుమారు లక్ష రూపాయలు విలువచేసే దీపావళి క్రాకర్స్ గిఫ్ట్ బాక్స్‌లను వారు పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమాన్ని కుప్పం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, బిసిఎన్ గ్రూప్ చైర్మన్ బీసీ నాగరాజ్, వైస్ చైర్మన్ డా.ఎన్.సునీల్ రాజ్, కార్యదర్శి ఎన్.సాగర్ రాజ్ సమక్షంలో మునిసిపాలిటీ కార్మికులకు లక్ష రూపాయల విలువైన దీపావళి క్రాకర్స్ గిఫ్ట్ బాక్స్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా సమాజానికి సేవ చేస్తున్న మున్సిపల్ సిబ్బందికి ఆనందం పంచడం మా ట్రస్ట్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని వారు తెలిపారు.




## కుప్పంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

**కుప్పం, మేజర్‌న్యూస్:** ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రభుత్వం డిఏ ప్రకటించడంతో ఆదివారం కుప్పంలో ఉపాధ్యాయులు సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. దీపావళి కానుకగా ప్రభుత్వం డిఏ ప్రకటించడం పట్ల ఉపాధ్యాయ సంఘ నేతలు కేశవులు, రాజేశ్వర కుమార్, శ్రీరాములు సురేంద్రబాబు, నారాయణ స్వామిలు ఆనందం వ్యక్తం చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.




## భవన నిర్మాణ కార్మికులకు బట్టలు పంపిణీ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం 22 వవార్డు కొండమిట్ట పోలురు రమణారెడ్డి, కందప్ప విజయ్‌రెడ్డి స్వగృహంలో 40మంది భవన నిర్మాణ కార్మికులు తమ దగ్గర పనిచేస్తున్నటువంటి కార్మికులకు దీపావళి పండగ కానుకగా బట్టలు, స్వీట్స్, భోజనాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మద్దాలి సురేష్( బిల్డర్), సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్యల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.



## జన్మదినోత్సవంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ఎస్‌డికె నగర్‌లో ప్రసాద్, బిందు కుమారుడు, కుమార్తె అగస్త్య ఆద్య వారి జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి ఇద్దరు చిన్నారులను శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కంట ఉదయ్ కుమార్, పెరుమాళ్ చౌదరి,వి తేజు, శివ ప్రసాద్, ఆరీఫ్, దయాకర్, సందీప్, బాబూలాల్ తదితరులు పాల్గొన్నారు.



## పరమశివం కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కిలివేటి

**తడ, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని వదలి రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తుందని దాదాపు 75 సమసత్సరాలు వయస్సు కలిగిన పూడి సర్పంచ్ పరామశివం మీద దాదాపు ఏడు అక్రమకేసులను పెట్టి వేదిస్తున్న ఈ ప్రభుత్వాన్ని, అధికారులను సంజీవయ్య హెచ్చరించారు. మీరు ఎన్ని అక్రమ కేసులు పెట్టిన భయపడేది లేదు. అయితే రానున్న రోజుల్లో దీనికి ప్రతిఫలం రెట్టింపుగా ఉంటుందని మీరు గ్రహించాలని పరామశివం వెంట వైస్సార్సీపీ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని మీరు తీరుమార్చుకోకపోతే ప్రతి ఫలం అనుభవించక తప్పదన్నారు. అనంతరం పరామశివం కుటుంబానికి మనోధైర్యాన్ని ఇచ్చారు. అదేవిధంగా కారురు పంచాయతీ సచివాలయంలో ప్రధానిమంత్రి, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఫోటోలు ఉంచి ఆ పంచాయతీ ప్రథమ పౌరురాలైన నిత్యా సుందరరెడ్డి ఫోటో తీసేయడం చాలా దారుణమన్నారు. మేము ప్రతీది గుర్తుపెట్టుకుటం రేపు మాప్రభుత్వం వచ్చాక అన్ని తిరిగి ఇస్తే ఎలా ఉంటుందో మీ ఊహకే వదిలేస్తున్న ఇకనైనా తీరు మార్చుకొని ప్రజలకి సేవ చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో తడ మండలం అధ్యక్షులు, తడ సర్పంచ్ కెలవిఆర్ముగం, తడ మండలం వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు ఎంపీటీసీలు సర్పంచ్‌లు పాల్గొన్నారు.



## కుప్పం ఫ్లైఓవర్‌పై పారిశుద్ధ్య పనులు

**కుప్పం, మేజర్‌న్యూస్:** పట్టణంలోని బైపాస్ రోడ్లోని ఫ్లైఓవర్ బ్రిడ్జిపై మున్సిపల్ సిబ్బంది పారిశుద్ధ్య పనులు చేపట్టారు. బ్రిడ్జిపై ఉన్న వాకింగ్ ట్రాక్ వద్ద చెత్తాచెదారం పేరుకుపోవడంతో సిబ్బంది క్లీనింగ్ పనులు చేపట్టారు. ఇప్పటికే బ్రిడ్జి పై విద్యుత్ దీపాలతో పాటు కలర్ లైట్లు ఏర్పాటు చేశారు. వాకింగ్ చేసేవారికి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టినట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు వెల్లడించారు.



# ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ ప్రకటన హర్షనీయం

### రెండు రోజుల ముందే దీపావళి పండుగ వచ్చినట్లుంది
### ఇంటర్మీడియట్ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ హర్షం




**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం దీపావళి కానుకగా శనివారం ఒక డీఏను ప్రకటించింది. దీంతో రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులందరికీ రెండు రోజుల ముందే దీపావళి పండుగ వచ్చినట్లు ఉందని ఆంధ్ర ప్రదేశ్ ఇంటర్మీడియట్ ఎంప్లాయిస్ సర్వీస్‌అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అవ్వారి శ్రీనివాసులు, ఏపీ ఎన్జీఓ అసోసియేషన్ చైర్మన్ సురేష్ ప్రభుత్వం నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం స్థానిక లీలామహల్ సమీపంలో అసోసియేషన్ నాయకులతో కలిసి "థాంక్యూ సీఎం సార్" అనే ప్లకార్డులను ప్రదర్శించి ఆనందం వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ శనివారం రోజున ఉద్యోగ సంఘాల నేతలతో జరిగిన సీఎం చంద్రబాబు సమావేశంలో నవంబర్ ఒకటో తేదీ నుంచి ఉద్యోగుల ఖాతాలో ఒక డిఏ విడుదల చేస్తున్నట్లు ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. గత ప్రభు త్వంలో చూడని ఆనందాన్ని ప్రస్తుత కూటమిపాలనలో చూస్తున్నామన్నారు. ఉద్యోగ సంఘాలు అడగకుండానే ఇలాంటి సమావేశాన్ని ఏర్పాటు చేసి ఉద్యోగుల సమస్యలు సానుకూలంగా విన్న సీఎం చంద్రబాబుకు తమ అసోసియేషన్ తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఇప్పటినుంచి ఏపీ ఎన్జీవో అధ్యక్షుడు సాగర్, జేఏసీ చైర్మన్ ఏపీ ఎన్జీవో జనరల్ సెక్రటరీ రమణల ఆధ్వర్యంలో తాము పని చేస్తామని స్పష్టం చేశారు.

## నేర నియంత్రణ కోసమే కార్డెన్ సెర్చ్ : డీఎస్పీ చెంచుబాబు

**తడ, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఆదేశాల మేరకు తడ పోలీస్ స్టేషన్ పరిధిలో నేర నియంత్రణ కోసం కార్డెన్ సెర్చ్ నిర్వహించినట్లు నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు తెలిపారు.



ఆదివారం సూళ్లూరుపేట సీఐ ఎం.మురళీకృష్ణ, తడ ఎస్సై కే.కొండప్ప నాయుడు, సూళ్లూరుపేట ఎస్సై వి.బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో తడ మండలంలోని గుమ్మడిపూడి కాలనీ పరిసరాలలో కార్డెన్ చర్చ్ నిర్వహించారు ఈ తనిఖీలలో భాగంగా ఎలాంటి పత్రాలు లేని పది ద్విచక్ర వాహనాలను గుర్తించి పోలీస్ స్టేషన్‌కు తరలించారు అనంతరం డిఎస్పీ మాట్లాడుతూ తమిళనాడు బార్డర్ దగ్గర ఉన్నందున నేరాలు అధికంగా జరిగే అవకాశం ఉన్నందుకే ఈ కార్డెన్ చర్చ్ నిర్వహించామని తడ పట్టణంలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు వాహనాలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో తడ, సూళ్లూరుపేట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలను ఆదుకోవడమే ప్రభుత్వ ధ్యేయం - ఎమ్మెల్యే

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** పేదలను ఆదుకోవడమే ప్రభుత్వ ఉద్దే శ్యమని గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వీఎం.థామస్ అన్నారు. గంగాధర నెల్లూరు మండలం పెద్దకాల్వ పంచాయతీ ఎల్లమరాజుపల్లి గ్రామంలోని కుమారి ఇల్లు గత వర్షానికి పడిపోవడంతో ఆదివారం ఎమ్మెల్యే రూ.50వేలు చెక్కు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు వారిని ఆదుకోవడానికి కూటమిప్రభుత్వం సంసిద్ధంగా ఉందన్నారు. కుమారి ఇల్లును కోల్పోవడంతో అనాథగా మిగలకూడదన్న సంకల్పంతో జిల్లా కలెక్టర్‌తో చర్చించి వెంటనే రూ.50వేలు ఆర్థిక సహాయాన్ని మంజూరు చేపించి, చెక్కును అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



## ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండల ప్రజలు, అధికారులు అనధికారులకు నరక చతుర్దశి, దీపావళి శుభా కాంక్షలు తెలియజేస్తున్నామని ఎస్ఐ కె.నాగరాజు అన్నారు. ఆయన మాట్లాడుతూ చెడుపై మనిషి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళిని జరుపుకుంటున్నామని తెలిపారు. వెలుగుల కాంతులతో ఈ పండుగ జరుపుకుంటారని, భవిష్యత్ తరాలకి వారికి హిందూ సాంప్రదాయ మూలాలను మరిచిపోకుండా రేపటి తరాల వారికి తెలియజేయాలని కోరారు. అయితే టపాకాయలు కాల్చే సమయంలో తగుజాగ్రత్తలు పాటించాలని సూచించారు.




## అట్టహాసంగా డప్పు కళాకారుల సాంస్కృతిక సంబరాలు

**ఎర్రావారిపాలెం, మేజర్‌న్యూస్:** ఎర్రావారిపాలెం మండలంలోని బోడేవాండ్లపల్లిలో భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో దళిత డప్పు కళాకారుల సంఘం ఆధ్వర్యంలో డప్పు కళాకారుల సాంస్కృతిక సంబరాలు అట్టహాసంగా జరిపారు. కళాకారులు డప్పుల దరువులతో, అద్భుత విన్యాసాలతో అందరిని ఆకట్టుకున్నారు. డప్పు కళాకారుల మధ్య పోటీలు నిర్వహించగా మొదటి బహుమతి కోటకాడ పల్లి పంచాయతీ టీం, రెండవ బహుమతి బోడెవాండ్లపల్లి టీం, మూడవ బహుమతి యల్లమంద టీం గెలుచుకున్నారు. సాంస్కృతిక సంబరాల్లో పాల్గొని బహుమతులు గెలుచుకున్న కళాకారులకు టీడీపీ మండల కన్వీనర్ రఘునాథ్, ఎస్సీ సెల్ కన్వీనర్ శ్రీరాములు, దళిత డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.కుమార్‌రెడ్డిలు నగదు బహుమతులతో పాటు సర్టిఫికెట్లు అందజేశారు. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులకు శాలువలతో సత్కరించి, మోమెంటోలు అందజేశారు. అలాగే పలువురు నాయకులు పాల్గొని కళాకారులను తమ ఉపన్యాసాలతో ఉత్తేజ పరిచారు. రాబోయే తరాలకు డప్పు కళను వారసత్వంగా అందించాలని తెలిపారు. అంతేకాకుండా ఇలాంటి గొప్ప కార్యక్రమాలు నిర్వహించిన దళిత డప్పు కళాకారుల సంఘానికి పలువురు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.



# ఉద్యోగుల డిమాండ్లపై సీఎం స్పందన హర్షణీయం : ఏపీ ఎన్జీఓ




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా ఎన్‌జీఓ హోం నందు ఏపీ ఎన్జీజీవోస్ సంఘం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఇన్‌చార్జ్ అధ్యక్షులు ఆంజనేయ వర్మ, కార్యదర్శి గాదిరాజు రామకృష్ణ ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దీపావళి కానుకగా నవంబర్ నెల నుంచి ఒక డిఏను విడుదల చేయడం, 60రోజుల్లో హెల్త్ కార్డుల వ్యవస్థను సక్రమంగా నడిపించేందుకు కమిటీని ఏర్పాటు చేసి ఇన్సూరెన్స్ విధానాన్ని పరిశీలించాలని ఆదేశించడం, ఆర్‌టీసీ ఉద్యోగుల ప్రమోషన్‌లపై వారం రోజుల్లో ఉత్తర్వులు జారీ చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం పట్ల ఏపీ ఎన్జీవోస్, ఏపీ జేఏసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. దీపావళి పండుగకు ముందే ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించడం, ముఖ్యమంత్రితో మరియు గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్‌తో జరిగిన స్నేహపూర్వకమైన, గౌరవప్రదమైన, హుందాతన చర్చలు.. దాదాపు ఐదు సంవత్సరాల తర్వాత ఈ స్థాయిలో జరగడం సంతోషదాయకమని వారు పేర్కొన్నారు. చైల్డ్ కేర్ లీవ్‌పై ముఖ్యమంత్రి చేసిన ప్రకటన మహిళా ఉద్యోగుల్లో ఆనందాన్ని నింపిందని తెలిపారు. హెల్త్ కార్డుల విషయంలో ప్యాకేజీ రేట్లు పెంచడం, జిల్లా ఆస్పత్రుల్లో చికిత్స పరిమితిని రూ.50వేల నుండి రూ.లక్షకు పెంచడం, ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ నేరుగా ట్రస్ట్ ఖాతాలో జమయ్యేలా చూడటం, వైద్య సేవల సీలింగ్‌ను రూ.2లక్షల నుండి రూ.5లక్షల పైబడేలా పెంచడం, అలాగే ఆరోగ్యశ్రీ (ఈహెచ్‌ఎస్) విధానాన్ని ఇన్సూరెన్స్ మోడల్‌గా మార్చే అవకాశాలను పరిశీలించాలని కమిటీకి ఆదేశించడం.. ఇవన్నీ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ముఖ్యంగా పెన్షనర్లలో ఆనందాన్ని కలిగించే నిర్ణయాలుగా పేర్కొన్నారు. ఉద్యోగ సంఘాలు, ఎన్‌జీవో హోమ్‌లను గతంలో మాదిరిగానే ప్రాపర్టీ టాక్స్ నుంచి మినహాయించడం, అలాగే చెల్లించవలసిన బకాయిలను రద్దు చేయడం కూడా హర్షణీయమని తెలిపారు. దీపావళికి ముందే ఉద్యోగ సంఘాల డిమాండ్లపై ప్రభుత్వం సమావేశం ఏర్పాటు చేయాలని పట్టుబట్టి, ఆ సమావేశాన్ని సాధించగలిగిన ఏపీ జేఏసీ అధ్యక్షులు విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి డివి రమణకి ఉద్యోగ సంఘాల తరఫున అభినందనలు తెలిపారు. పిఆర్సి కమిటీ ఏర్పాటు విషయంలోనూ, 57వ మెమో ప్రకారం సుమారు 11,000 మంది ఉద్యోగులను ఓపిఎస్ పద్ధతిలోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించడాన్ని కూడా జేఏసీ హర్షించింది. మిగిలిన సమస్యలన్నింటినీ దశలవారీగా పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్యల సాధనలో ఇది మొదటి అడుగు మాత్రమేనని, కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్, గ్రామ వార్డు సచివాలయాల నోషనల్ ఇంక్రిమెంట్లు ప్రమోషన్స్, గురుకుల పాఠశాలలో ప్రభుత్వ రంగ సంస్థల వయోపరిమితి 60 నుంచి 62 పెంచడం, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత, ప్రభుత్వ పథకాలలో భాగస్వామ్యం చేయడం, మిగతా అన్ని అంశాల పరిష్కారం కోసం శ్రీ విద్యాసాగర్, రమణల నాయకత్వంలో ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్, ఏపీ జేఏసీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కి, వైజాగ్ శాఖ మంత్రి సత్యకుమార్, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కి, చీఫ్‌సెక్రటరీ కే.విజయానంద్, ఆర్థిక శాఖ ఉన్నతాధికారులకు ఏపీ ఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు ఆలపాటి విద్యా సాగర్‌కి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డీవీ రమణకీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీవోస్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు పల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు పెంచలయ్య, రాజేంద్ర, కిరణ్ కుమార్, సతీష్, కృష్ణం రాజు, కృష్ణ కుమార్, నగర శాఖ సభ్యులు మధు, రాధ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 25 నుంచి లా పీజీఎల్‌సెట్ సీట్లు కేటాయింపు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ లాసెట్, పీజీఎల్‌సెట్ – 2025 అడ్మిషన్స్ కోసం రిజిస్ట్రేషన్ చేసుకుని వెబ్ ఆప్షన్స్‌కు అర్హత సాధించిన అభ్యర్థులకు ఈనెల 25 నుంచి సీట్లు కేటాయింపు ప్రారంభిస్తున్నట్లు అడ్మిషన్స్ కన్వీనర్ ప్రొఫెసర్ సీతాకుమారి తెలిపారు. ఈనెల 21, 22 తేదీలలో వెబ్ ఆప్షన్లుకు అవకాశం కల్పించామని, 23వ తేదీ వెబ్ ఆప్షన్లు మార్చుకునే వెసులుబాటు కల్పించామని తెలిపారు. 25వ తేదీ సీట్లు కేటాయింపు చేపడతామని, 27 నుంచి 29 వరకు కాలేజీలలో ప్రవేశానికి అవకాశం కల్పిం చామన్నారు. అలాగే 27వ తేదీ నుంచి తరగతులు ప్రారంభమవుతాయన్నారు. వెబ్ ఆప్షన్ల ద్వారా సీట్లు కేటాయింపు ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాల కొరకు అధికారక వెబ్సైట్ ను సంప్రదించాలని కోరారు.

## కుప్పం జగనన్న కాలనీలో దోచేసిన దొంగలు

**కుప్పం, మేజర్‌న్యూస్ :** కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని జగనన్న కాలనీలో దొంగలు చేతివాటం ప్రదర్శించారు. స్థానికంగా ఉంటున్న ఫోటోగ్రాఫర్ సికందర్ బెంగళూరులో బంధువుల వివాహానికి కుటుంబంతో కలిసి వెళ్లారు. ఆదివారం తిరిగి ఇంటికి వచ్చేలోపు దొంగలు అందినకాడికి దోచేశారు.ఇంటి తలుపులతో పాటు బీరువాలను పగలగొట్టి అందులోని బంగారు, వెండి ఆభరణాలతో పాటు ఇతర వస్తువులను దోచుకెళ్లినట్టు బాధితులు కుప్పం పోలీసులకు ఫిర్యాదు చేశారు.అదే విధంగా ఇల్లు లేనివారికి ప్రభుత్వం కేటాయించిన కాలనీలో జన జీవనాలు లేకపోవడంతో కొంతమంది ఇంటి నిర్మాణాలు పూర్తి చేయకపోవడంతో కొంతమంది అనామకులు మద్యపానం సేవిస్తూ స్థానికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు.అలాంటి వారి పై పోలీసులు చర్యలు తీసుకొని రక్షణ కల్పించాలని స్థానిక నివాసులు కోరుతున్నారు.

## కలెక్టర్, ఎస్పీలకు దీపావళి శుభాకాంక్షలు

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ సతీమణి గురజాల ప్రతిమ ఆదివారం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సతీమణి, జిల్లా ఎస్పీ తుషార్ డూడి వారి సతీమణి అమూల్యాని మర్యాదపూర్వకంగా కలిశారు. దీపావళి శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు అందించారు. కార్యక్రమంలో గురజాల నీరజ, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య కారణాల వల్ల టైగర్ సమీర్ మృతి

చంద్రగిరి, మెజర్ న్యూస్: వేంకటేశ్వర జియోలాజికల్ పార్క్‌లో వైట్ టైగర్ "సమీర్" మృతి వృద్ధాప్యం అనారోగ్య కారణాల వల నే జరిగిందని క్యూరేటర్ సెల్వం వెల్లడించారు. 19 ఏళ్ల వయస్సు కలిగిన సమీర్ 2011లో హైదరాబాద్ నెహ్రూ జూ పార్క్ నుంచి తరలించారు. హైడ్రో నెఫ్రోసిస్, వయస్సు సమస్యల వల్ల మరణం అని పోస్ట్‌మార్టమ్ నివేదికలో వెల్లడయ్యిందని క్యూరేటర్ సెల్వం వెల్లడించారు.

### కౌండిన్య నదిపై వంతెన నిర్మించడానికి

## పలమనేరు ఎమ్మెల్యే జోక్యం చేసుకోవాలి

● సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు విజ్ఞప్తి

**పలమనేరు, మేజర్ న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పలమనేరు పట్టణ నియోజకవర్గ, ముఖ్య సమావేశం సి.చెన్నకేశవులు అధ్యక్షతన జరిగింది. సమావేశం అనంతరం సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు పలమనేరు సిపిఐ పట్టణ కార్యదర్శి బుర్ర మంజునాథ్ బాబు, నాయకులు వి.రమేష్,పి.రఘులు జల్లి పేట గ్రామానికి వెళ్లే దారిలోని కౌండిన్య నదిని సందర్శించి మూడు గ్రామాల ప్రజలు వెళ్లే రోడ్డు పరిస్థితిని తెలుసుకున్నారు. చిత్తూరు జిల్లా, పలమనేరు నియోజకవర్గం, కూర్మాయి పంచాయతీ జల్లి పేట గ్రామం వెంకటేశ్వరపురం ముడి వారిపల్లె గ్రామానికి వెళ్లాలంటే కౌండిన్య నదిపైనే వెళ్లాలి. వర్షాకాలంలో వర్షం వచ్చినప్పుడల్లా ప్రవాహం వచ్చి రోడ్లన్నీ ప్రవాహం లో కొట్టుకుపోయి గుంతల గుంతలుగా ఏర్పడి మూడు గ్రామాల ప్రజలు దాటుకోవడానికి కూడా చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆ మూడు గ్రామాల్లో సుమారు 500 కుటుంబాలు నివాసం ఉంటున్నారని వారికి రాకపోకలు లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారని ఎవరైనా అనారోగ్యంతో ఉన్నవారిని ఆసుపత్రికి తీసుకెళ్లడానికి కూడా ఇబ్బంది పడే పరిస్థితి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. గత 50 సంవత్సరాలుగా ప్రజలు కౌండిన్య నదిపై వంతెన నిర్మించాలని మొరపెట్టుకున్నప్పటికీ ప్రజా ప్రతినిధులు గాని,ప్రభుత్వం అధికారులు గాని పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు, వంతెన లేకపోవడంతో నదిలో ప్రవాహం వచ్చినప్పుడల్లా ప్రజల ఇబ్బందులకు గురి అవుతున్నారని ఇప్పటికైనా కూటమి ప్రభుత్వంలో అధికారంలో ఉన్న పలమనేరు నియోజకవర్గం శాసనసభ్యులు, మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి, జోక్యం చేసుకొని కౌండిన్య నదిపై వంతెన నిర్మాణం చేపట్టడానికి చర్యలు తీసుకొని కూర్మాయి పంచాయతీలోని జల్లిపేట, వెంకటేశ్వరపురం, ముడివారిపల్లె గ్రామ ప్రజలకు సౌకర్యం కల్పించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## పారదర్శకత అంటే ఏమిటి..?

వాకాడు, మేజర్‌న్యూస్ వాకాడు గ్రూపు ఆలయాలకు సంబంధించిన దేవుడు మాన్యం భూములకు కౌలు వేలం వేసేందుకు కూటమి ప్రభుత్వం నాయకులు ప్రయత్నం చేస్తుండడంతో దళితులు సాగు చేస్తున్న భూములు వేలంపాటలు నిర్వహించడం అన్యాయం అంటూ వైసీపీ నాయకులు రామ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. వాకాడు గ్రూప్ ఆఫ్ టెంపుల్స్‌కు చెందిన భూములు కౌలు వ్యవహారంపై రామ్ కుమార్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. రామ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యలపై టిడిపి నాయకులు తీవ్రంగా స్పందించారు. విజయ్ శేఖర్‌రెడ్డి స్పందిస్తూ వాస్తవాలు వక్రీకరిస్తున్నారన్నారు. రామ్ కుమార్‌రెడ్డి మనుషులు గతంలో కొందరు దేవస్థానం భూములలో మట్టి విక్రయించి లక్షలాది రూపాయలు సంపాదించారు .ఎమ్మెల్యే కుల మతాలకతీతంగా పనిచేస్తున్నారు. ప్రధానంగా ఆయన దళితుల పక్షపాతి, దేవుళ్లకు కులాలను రుద్దడం విచారకరమన్నారు.

## జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

### ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా ఈ పర్వదినమైన దీపావళి ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆకాంక్షించారు. సోమవారం దీపావళి సందర్భంగా జిల్లా ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. దీపావళి పర్వదినం సందర్భంగా రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్న సీఎం చంద్రబాబుకి, కూటమి ప్రభుత్వానికి లక్ష్మీదేవి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అన్నారు. ఈ పండుగ మన జీవితాల్లో విజయానికి, ఉల్లాసానికి, ఉత్తేజానికి ప్రతీక. చీకటి మీద వెలుగు చెలరేగే సంకేతంగా, అనేక కొత్త ఆశలతో, ఆయురారోగ్యంతో, ఆనందంతో, ప్రతి ఇంటిలో ఎల్లప్పుడూ సిరిసంపదలు నెలకొనాలని అన్నారు. అష్ట లక్ష్ములు ప్రతి ఇంట్లో నెలవై, అందరికి విజయాన్ని, ధైర్యాన్ని, స్థైర్యాన్ని, సంతోషాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ వేడుక నేపథ్యంలో పర్యావరణహితంగా, అప్రమత్తతతో సురక్షితంగా టపాసులు కాల్చడం మన బాధ్యత అని, చిన్నారులు, వృద్ధులు, మహిళలు అందరూ ఆనందంగా, కలిసికట్టుగా దీపావళి జరుపుకోవాలని కోరారు.

## కోవూరు ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

### కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతమ్మ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కోవూరు నియోజకవర్గ ప్రజానీకానికి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా, చీకటిని పారదోలే వెలుగుల పండుగగా దీపావళిని అభివర్ణించారు. దీపావళికి హిందూ సంస్కృతిలో విశేషమైన ప్రాశస్త్యం ఉందని పేర్కొన్నారు. దీపావళి పండుగ కోవూరు నియోజకవర్గ ప్రజల జీవితాల్లో కోటి కాంతులు నింపాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆకాంక్షించారు. దుష్ట శక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి ప్రతి ఇంటా సంతోషాన్ని నింపాలని కోరారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని బాణా సంచా కాల్చే సందర్భంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. నియోజకవర్గ ప్రజలందరికీ సకల శుభాలు, సౌభాగ్యాలు కలగాలని, ప్రతి ఇంటా ఆనంద దీపాలు వెలగాలని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ఆకాంక్షించారు. అజ్ఞానాంధకారాన్ని తొలగించి జ్ఞాన దీపాలు వెలిగించేదే దీపావళి.. అని ఆ సర్వేశ్వరుడి కృపా కటాక్షాలతో పరిశ్రమలు, పాడి పంటలతో కోవూరు నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలని మనసారా కోరుకుంటూ ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి నియోజకవర్గ ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

# స్వదేశీ వస్తువులు వాడండి

## కార్యకర్తలచే ప్రతిజ్ఞ చేయించిన బీజేపీ జిల్లా నేత యాకసిరి



**నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :** స్వదేశీ వస్తువులు వాడండి భారత ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచండి అంటూ బీజేపీ నెల్లూరు బీజేపీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ కార్యకర్తలచే నియోజకవర్గ కార్యకర్తలు ప్రతిజ్ఞ చేశారు. ఆదివారం నెల్లూరు రూరల్ నియోజకవర్గం బీజేపీ కార్యకర్తల సమావేశం మొగళ్లపాలెంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యాకసిరి ఫణిరాజు పాల్గొని మాట్లాడారు. దేశవ్యాప్తంగా ఆత్మనిర్బర్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో కార్యకర్తలను మండల స్థాయి నాయకులను ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేసేందుకు జిల్లాలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తుంది. ప్రతి ఇంట స్వదేశీ వస్తువులను వాడకంపై విస్తృత ప్రచారం చేపట్టేందుకు బిజెపి కార్యకర్తలకు అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా ఈ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు యాకసిరి పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఆత్మనిర్బర భారత్‌లో భాగంగా పంచ పరివర్తన్ అనే అనే కార్యక్రమాన్ని బీజేపీ చేపట్టిందన్నారు. దానిలో కుటుంబం, పర్యావరణం, సామాజిక సమ రసత, స్వదేశీ, పౌర విధులు అనే ఐదు అంశాలతో ప్రజల్లోకి వెళతామన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలచే ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, బీఎంఎస్ నాయకులు మోపూరు శివాజీ, కమలాకర్, రాజయ్య మదన్మోహన్, ప్రసన్నకుమార్ హరీష్, చైతన్య, సుమన్ శివశంకర్, తేజ, శేషయ్య, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిక్స్ ఏ సైడ్ హ్యాండ్ బాల్ రాష్ట్రస్థాయి సెలక్షన్ పోటీలు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో స్థానిక డీబీఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో సిక్స్ ఏ సైడ్ హ్యాండ్ బాల్ పురుషులు మరియు మహిళలు క్రీడా పోటీలు ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల సెక్రటరీ దామిశెట్టి బాల సురేష్ బాబు కరస్పాండెంట్ దాంశెట్టి సుధీర్ నాయుడు హాజరయ్యారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి స్త్రీలు, పురుషుల కళాకారులు వివిధ జిల్లాల నుండి ఈ క్రీడల్లో పాల్గొన్నారు. అనంతరం కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు మాట్లాడుతూ.. క్రీడాకారులు పోటీ తత్వంతో ఆడినప్పుడే క్రీడల్లో విజయాలను సాధించవచ్చని తెలిపారు. క్రీడల్లో నైపుణ్యాన్ని పెంచుకోవడం ద్వారా క్రీడల్లో సత్తా చాటువచ్చని తెలిపారు. గ్రామీణ ప్రాంత యువతీ, యువకులు చక్కటి ప్రతిభ ద్వారా జాతీయ స్థాయికి ఎదగాలని కోరారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని ఓటమి గెలుపునకు నాంది కాగలరని తెలిపారు. నిర్వహించిన రాష్ట్ర కార్యదర్శి టి.సురేష్, ప్రెసిడెంట్ కే.బాలాజీ వారు ఈ క్రీడా పోటీలో నిర్వహించడంలో ఎంతో సహకరించారని తెలిపారు. అలాగే టోర్నమెంట్ డెవలప్మెంట్ సెక్రటరీ దామోదర్ రెడ్డి, కళాశాల పిడి దాసరి శివసాగర్ పాల్గొన్నారు. అనంతరం గెలుపు పొందిన క్రీడాకారులకు కళాశాల మేనేజ్మెంట్ పురుషుల విభాగంలో మొదటి బహుమతి కర్నూలు రెండో బహుమతి కడప మూడో బహుమతి నంద్యాల మహిళల విభాగంలో మొదటి బహుమతి కడప రెండో బహుమతి నంద్యాల మూడో బహుమతి నెల్లూరు విజేతలుగా నిలిచారు. ఈ క్రీడల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జి.రమేష్ బాబు, అనిల్, సంజయ్, మేనేజర్లు పాల్గొన్నారు.

# తప్పు చేస్తే శిక్ష తప్పదు : మంత్రులు నారాయణ, అనిత





**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** గుడ్లూరు మండలం దారకానిపాడు గ్రామానికి చెందిన తిరుమలశెట్టి లక్ష్మి నాయుడు హత్యోదంతంపై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షిస్తామని రాష్ట్ర హోం శాఖామంత్రి వంగలపూడి అనిత తెలిపారు.అక్టోబర్ 2న హత్య జరిగిన గుడ్లూరు మండలం దారకానిపాడులో భాదిత కుటుంబాన్ని ఆదివారం మంత్రులు అనిత, నారాయణ పరామర్శించారు. లక్ష్మీ నాయుడు భార్య సుజాతను, అతని తల్లిదండ్రులకు ధైర్యం చెప్పి, అన్నివిధాలా ఆదుకుంటామని ప్రకటిం చడమే కాకుండా నేరుగా అక్కడి నుండే బాధితురాలితో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎంలతో ఫోన్‌లో మాట్లాడించారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత, పట్టణాభివృద్ధి, పురపురపాలక శాఖ మంత్రి నారాయణతో కలసి మీడియాతో మాట్లాడుతూ లక్ష్మీ నాయుడు హత్య దురదృష్టకర సంఘటనయని, ఆర్థిక లావాదేవీలే కారణమని ప్రాథమిక విచారణలో తేలిందని, హత్య చేసిన నిందితులు, అందుకు ప్రేరే పించిన వ్యక్తులపై సమగ్ర విచారణ జరిపి కఠినంగా శిక్షిస్తామన్నారు. నింది తులను ఇప్పటికే అరెస్టు చేసి రిమాండ్‌కు పంపడం జరిగిందన్నారు. భాది తురాలికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. అయితే ఆడబిడ్డ ఆవేదన, అతని తల్లిదండ్రుల కడుపు కోతను గమనించి హత్యను రాజకీయం చేయవద్దని అందరికీ నమస్కరించి చెబుతున్నామన్నారు. క్రిమినల్స్‌కు కుల, మతాలు ఉండవని, హత్య చేసిన వారిని కఠినంగా శిక్షిస్తామన్నారు. భర్తను కోల్పోయి విషాదంలో ఉన్న సుజాత, వారి పిల్లలను ఆదుకునే విషయమై సమగ్ర నివేదిక తయారుచేసి ముఖ్యమంత్రికి అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, జిల్లా ఎస్పీ అజితా వేజెండ్ల, కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీ తదితరులు పాల్గొన్నారు.

## 33/11 వైర్ల కింద..

# టపాసుల విక్రయ కేంద్రాలు

- పొంచి ఉన్న ప్రమాదం
- అధిక ధరలకు విక్రయిస్తున్న వ్యాపారులు
- విక్రయ కేంద్రాల వద్ద కానరాని నిబంధనలు



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** దీపావళి సమీపించడంతో సైదాపురం మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్ పక్కన 33 /11 కేవీ విద్యుత్ వైర్ల కింద టపాసులు దుకాణాలు విక్రయాలు జరపడం అత్యంత ప్రమాదకరమైన పరిస్థితులు ఇట్టే కనిపిస్తున్నాయి. అయితే వ్యాపారులు జిఎస్టిని సాకుగా చూపి అధిక ధరలకు టపాసులు సామాన్యులకు అందనంతస్థాయిలో దూసుకు పోతున్నాయి. 2000 రూపాయలు పైన తీసుకొనిపోతే తప్ప సామగ్రి వచ్చే పరిస్థితి కనిపించడం లేదు గత ఏడాది తో పోల్చుకుంటే ఈ ఏడాది అధిక ధరలు పలుకుతోంది. బ్రాండెడ్ క్రాకర్లు విక్రయించడం లేదు. తక్కువ నాణ్యతకు చెందిన రకాలను విక్రయించి వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం దృష్టిసారించాల్సిన అవసరముంది.

# ఘనంగా అయ్యప్ప స్వామి గురుపూజ



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పొదలకూరు పట్టణం శ్రీ వినాయక మరియు కామాక్షితాయి సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం రాత్రి అయ్యప్ప స్వామి గురుపూజ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వాములు మాట్లాడుతూ.. అయ్యప్ప స్వామి నియమాలు గురించి వివరించారు. అదేవిధంగా గురుస్వాములు ముత్తు స్వామి, పరందామిరెడ్డి స్వామిలకు అయ్యప్ప స్వాములు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు, శివ భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొని అయ్యప్ప భక్తి పాటలుతో భజనలు చేశారు. అయ్యప్ప స్వాములకు, శివ స్వాములకు బిక్ష ఏర్పాటు చేశారు. అనంతరం అయ్యప్ప సేవాసమితి సభ్యులు మాట్లాడుతూ.. నవంబర్ 8, 9వ తేదిలలో అయ్యప్ప స్వామి అంబళ్ల పూజ జరుగుతుంది. అందులో భాగంగా 3వ తేది అయ్యప్ప స్వాములు బిక్షాటన కార్యక్రమంలో ప్రతిఒక్క అయ్యప్ప స్వామి పాల్గొనాలని కోరారు.

# మోపురమ్మ దేవస్థానం అన్నదాన కార్యక్రమం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని సౌత్ మోపూర్ గ్రామం నందు ప్రసిద్ధిగాంచిన గ్రామ దేవత మోపురమ్మ దేవస్థానం నందు ప్రతి ఆదివారం అన్నదాన కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం అన్నం సుధాకర్ అన్నపూర్ణమ్మ ఆధ్వర్యంలో దాదాపు 300 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం భక్తులు మోపురమ్మ దేవస్థానం నందు అమ్మవారిని దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.